# ప్రజా పాలనలో మరో నవశకం



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 28, ఫిబ్రవరి 2024




# ఉల్లాసంగా ఉత్సాహంగా
## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు





2 లో..

ఖమ్మం సూర్య బ్యూరో..ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ..... మిగతా 2 లో....

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

ఖమ్మం, (సూర్య బ్యూరో): జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖా అధికారులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలిసారిగా పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు హాజరవుతున్నందున, విద్యార్థులలో పరీక్షల వ్యవస్థ పై విశ్వాసం కలిగేలా పరీక్షల నిర్వహణ ఉండాలన్నారు.

## రుణములను రికవరీ చేయాల్సిన బాధ్యత బ్రాంచ్ మేనేజర్‌లదే


-జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం
- బ్యాంక్ అధ్యక్షులు దొందపాట



2 లో..

## ఎన్నికల నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా పాలనాధికారి వీపీ గౌతమ్



2 లో..

## పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

- రెండు నెలలలో కోటి నలభై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా మోసం
- నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షలు ఫ్రిజ్...
- బాధితుల ఖాతాలోకి రిఫండ్ అయిన ఆరు లక్షలు
- ఫోన్‌కాలర్ నుంచి వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దు.
- సైబర్‌నేరగాళ్ల మాయలో పడి మోసపోతే.. సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయండి...
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్...

2 లో..



ఖమ్మం సూర్య బ్యూరో ఇటీవల ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి కేసులు ఎక్కువగా  నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

# ఎన్నికల నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి



ఖమ్మం, (సూర్య బ్యూరో): ఎన్నికల నోడల్ అధికారులు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది డాటా నమోదు పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల వారికి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు కావాల్సిన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేయాలన్నారు. రూట్ అధికారులు, సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. పోలీస్ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇవ్వాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ ఏర్పాటుచేస్తున్నట్లు, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలని, పోలింగ్ కేంద్రం బయట ఎన్ని పోలింగ్ కేంద్రాలకు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. ఇవిఎం లు, ఎన్నికల సిబ్బంది రవాణాకు పటిష్ట ప్రణాళిక చేయాలన్నారు. వాహనాలకు జిపిఎస్ సిస్టం అమర్చి, వాటిని ట్రాక్ చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో ఓటర్ టర్నోవర్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి, ఓటింగ్ పెరిగేలా ప్రణాళికాబద్ద చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, వివిటిల ఏర్పాటుచేసి, శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలని, ప్రెస్ మీట్స్ నిర్వహణ, సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కంట్రోల్ రూమ్ ను 24%ఇ%7 నిర్వహించాలని, ఫిర్యాదులు, సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10,148 మంది, ప్రయివేటు పాఠశాలల నుండి 6,429 మంది, ప్రయివేటుగా 279 మంది, మొత్తంగా 16,577 మంది పరీక్షలు వ్రాయనున్నట్లు, వీరిలో 8,532 మంది బాలురు, 8,045 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసి, 97 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 98 మంది శాఖా అధికారులు, 1,983 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 53 జోన్లుగా, 6 రూట్లుగా విభజించి, 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 97 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలన్నారు. కనీస మందులతో ఏఎన్ఎం, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వాటర్ బాయ్ నుండి చీఫ్ సూపరింటెండెంట్ వరకు పరీక్షల విధుల్లో ఉన్న వారందరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. 18 మార్చి నుండి పదో తరగతి పరీక్షలు జరుగనున్నట్లు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్షకు ఒక గంట ముందుగా చేరుకోవాలన్నారు. ఉదయం 9.35 నిమిషాల తర్వాత పరీక్షకు అనుమతించవద్దని ఆయన తెలిపారు. విద్యార్థులు, అధికారులు, సిబ్బంది అందరికి ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలో విధుల నిర్వహణ అధికారులకు సంబంధించి బంధువులు ఎవ్వరు పరీక్షలు వ్రాయట్లేదని ధ్రువీకరణ తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లకు లాటరీ పద్ధతి ద్వారా గదుల కేటాయింపు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించవద్దని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీలో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్ వ్రాయించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలన్నారు. గోడ గడియారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రశ్నాపత్రాలు సిసి కెమెరాల నిఘాలో తెరవాలన్నారు. ఎక్కడ ఎటువంటి చిన్న తప్పిదం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, విద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనా, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, రాములు, ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, నారాయణ, చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు



.విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంస్కృతిక నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సునీల్ సింగ్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## రుణములను రికవరీ చేయాల్సిన బాధ్యత బ్రాంచ్ మేనేజర్ లదే...

ఖమ్మం సూర్య ప్రతినిధి.దొండ పాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,బ్యాంక్ బ్రాంచ్ ల నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను రికవరీ చేయవలసిన బాధ్యత బ్రాంచి మేనేజర్లదే అని, రికవరీ చర్యలలో భాగంగా బ్యాంకు నుండి తీసుకొని చర్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేవలం బ్యాంక్ లను మోసం చేసి , నకిలీ పత్రములు సమర్పించి ఋణాలు పొందిన వారి పై కటినమైన చర్యలు తీసుకోవాలని చెప్పారే తప్పా చిన్నా సన్నకారు రైతులనుంచి ఋణ వసూళ్ళ విషయములో ఇబ్బందులకు గురి చేయయోదన్నరు అని తెలియజేస్తూ. ఋణ వసూళ్ళ విషయములో తుమ్మల పేరు వాడుటను తీవ్రముగా ఖండించారు. సంఘాల యొక్క పరిస్తితి వివరించి ఋణ వసూలు చేయవలసినదిగా ఆదేశించారు మరియు బ్యాంకు నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను బ్యాంక్ నిబంధనలను అనుసరించి మాత్రమే రికవరీ చేయాలని అంతేకానీ ప్రభుత్వ పెద్దల పేరును దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బ్యాంక్ సీఈఓ మాట్లాడుతూ రికవరీ చర్యలు సజావుగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యతగల మేనేజర్లు రూల్స్ లోబడి పనిచేసి బ్యాంక్ యన్ పి ఏ ను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని అదేశించారు.

# పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 292 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. కోటి నలభై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులు మోస పోయినట్లు తెలిపారు. ఇందులో నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షల వరకు ఫ్రిజ్ చేసినట్లు తెలిపారు. పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితుల ఖాతాలోకి ఆరు లక్షల రూపాయలు వెళ్లినట్లు తెలిపారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా... ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని పెర్కొన్నారు. కేవలం అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత, భద్రత కోల్పోతున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే ...మాత్రం వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా మీ ఖాతాలో తిరిగి మీ నగదు పొందే అవకాశం వుంటుందని సూచించారు.తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 24/7 ఈ కాల్‌సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సెంటర్‌కు వచ్చే కాల్స్‌ను మేనేజ్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా అక్కడ పనిచేసే సిబ్బందికి వెళు ంటాయని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌కు ఆయా బ్యాంకుల రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై ఉంటాయని. సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, తమ వైపు నుంచి తక్షణ చర్యలు తీసుకునేందుకు రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్స్‌ను అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీంతో కాల్‌సెంటర్ నుంచి సమాచారం వెళ్లగానే.. ఆయా బ్యాంక్ రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్స్ అప్రమత్తమై బ్యాంకు ఖాతాల ఆధారంగా డబ్బు ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించి, ఆ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారని తెలిపారు. నేరగాళ్లు ఆ ఖాతాల్లో నుంచి డబ్బు డ్రా చేయకుండా ఉంటే.. అందులో ఉండే నగదు కూడా ఫ్రీజ్ అవుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా అప్లికేషన్స్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ %డ% డెబిట్ కార్డ్ మోసాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు ఇలా అనేక రకాలుగా మోసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికి సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కార్యక్రమాల ద్వారా యువతకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి బీరువా, కుర్చీలు వితరణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 27)కారేపల్లి మండలం ఐసీడీఎస్ భాగ్యనగర్‌తండా సెక్టార్ పరిధిలోని కోటిలింగాలపల్లి అంగన్‌వాడీ కేంద్రానికిఇనుప బీరువా, చిన్నారులకు 12 కుర్చీలను దాత ఈసాల రాజు వితరణ చేశారు.వీటిని మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి చేతుల మీదిగా అంగన్‌వాడీ సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా దాత ఈసాల రాజును సూపర్‌వైజర్ అభినందించారు. గ్రామస్తుల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రంలో మెరుగైన సేవలు అందించటం సాధ్యమవుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 27)



మండలంలోని రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గాంధీనగర్‌లో చోటుచేసుకుంది. గాంధీనగర్‌కు చెందిన పూసం సాయికృష్ణ(17) ఈనెల 24వ తేదిన ఇల్లందు మండలం బజ్జాయిగూడెం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా బజ్జాయిగూడెం పెట్రోల్ బంక్ వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈప్రమాదంలో సాయికృష్ణ తలకు తీవ్ర గాయం గాకా అతనిని ఖమ్మం అసుపత్రి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించటం మెరుగైనా వైద్యం కోసంగ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. చేతికొచ్చిన కొడుకు మృతి చెందటంతో తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు అక్కడి వారిని కలిచి వేసింది.

# రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు

**బిజెపి అభివృద్ధి ఏమిటో తెలియాలంటే, ఏ జాతీయ రహదారిని, ఏ రైల్వే స్టేషన్ అడిగినా చెబుతాయి**

**బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు**




**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తుందని ఆపార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ (దెందుకూరు ) లో బిజెపి విజయసంకల్పయాత్ర సందర్భముగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ భారతదేశం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఇంకా అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు పలకాలన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు బిజెపి పార్టీకి వేయాలని కోరారు. పేదలకు నిరంతరం దగ్గరగా ఉండే పార్టీ, పేదరిక నిర్మూలన కోసం పాటుపడే పార్టీ బిజెపి అని ఆయన తెలియజేశారు. పేద వర్గాల్లో 82 శాతం నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల టైం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ఏమైందని, ఎప్పుడుఅమలుపరుస్తారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ప్రజల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కోసం నిరంతరం పాటు పడే పార్టీ బిజెపి పార్టీ అన్నారు, రైతుల కోసం వ్యవసాయ ఉత్పత్తుల కోసం రైతులు ఎక్కడైనా అమ్ముకోవటం కోసం, కిసాన్ రైలును ప్రవేశ పెట్టిందని తెలిపారు. అలాగే రైతులు పండించే పంటలు, వాటి గిట్టుబాటు ధరల కోసం ఎం ఎస్ పి ని పెంచడం జరిగిందని, రైతులకు ఎరువులను సబ్సిడీ మీద అందించడం యూరియాను లిక్విడ్ రూపంలో అందించటం జరుగుతుందన్నారు. అన్నదాతల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని ఆయన తన ప్రసంగంలో వివరించారు. బిజెపి అభివృద్ధి ఏమిటో తెలియాలంటే, ఏ జాతీయ రహదారిని అడిగిన, దేశంలోని ఏ రైల్వే స్టేషన్ ను అడిగిన చెబుతాయని ప్రజలకు వివరించారు. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, నిరంతరం పాటుపడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. మరొక్కసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేస్తే ప్రపంచ దేశాల పక్కన అభివృద్ధి చెందిన దేశంగా మిగిలిపోతుంది. మనం ఎవరికీ తక్కువకామని నిరూపించుకోవాలంటే ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి కోరుకునే వారు ఎవరైనా సరే భారతీయ జనతా పార్టీలోకి రావచని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చ రాష్ట అధ్యక్షులు కొండపల్లి శ్రీదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, అసెంబ్లి ప్రభారి జలగం రంజిత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమల్లపల్లి విజయరాజు, రాష్ట్ర నాయకులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిసెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేశ్, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చ్ జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, రామయోగేశ్వరవు,రవీంద్ర, రాము,తదితర మండల నాయకులు జిల్లా నాయకులు వివిధ మోర్చల నాయకులు పాల్గొన్నారు.

# నీతివంతమైన పాలనతో దేశాన్ని దృఢంగా తీర్చిదిద్దిన ఘనత మోడీదే

**-మూడోసారి ప్రధానమంత్రి మోడీయే**
**దేశంలో మళ్ళీ మోడీ దే హవా**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)బీ నీతివంతమైన పాలనతో దేశాన్ని దృఢంగా తీర్చిదిద్దిన ఘనత మోడీకే దక్కిందని దేశంలో మళ్ళీ మోడీ దే హవా కొనసాగనుందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖా మంత్రి మహేందర్ నాథ్ పాండే అన్నారు. తెలంగాణలో విజయ సంకల్ప యాత్ర అద్భుతంగా జరుగుతుందని, భద్రాచలం లో ప్రారంభమయి ఖమ్మం చేరుకున్న సందర్భంగా మంగళవారం శ్రీ శ్రీ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, విజయ సంకల్ప యాత్ర కూడా ప్రజలు అపూర్వ ఆదరణ చూపెడుతున్నారని అన్నారు. దేశంలో మోడీ 10 సంవత్సరాలలో భారత్ దేశాన్ని ఒక పటిష్ఠమైన దేశంగా రూపొందించారని, ప్రజల మద్దతుతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. మోడీ కి ప్రధాని పదవి వచ్చినప్పుడు అతనికి ఢిల్లీ రాజకీయాలు తెలియవు కానీ ప్రజలు ఆరోజు కాంగ్రెస్ అవినీతి అసమర్థ ప్రభుత్వాన్నీ నిరసిస్తూ ఎన్ డి ఏ కూటమికి పూర్తి మెజారిటీ 282 ప్రజలు ఇచ్చారన్నారు. ఆ తరువాత ఎన్నికల్లో మోడీ నాయకత్వాన్ని ప్రజలు సమర్థిస్తూ బీజేపీ పార్టీకీ 303 సీట్లు ఇచ్చారని పేద ప్రజల మధ్యతరగతి ప్రజల అభిమానాన్ని పొందామని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ప్రధాని అవినీతి లేని నీతివంతమైన పరిపాలన చేస్తున్నాడని, రాబోయే ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో 400 సీట్లు సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ కలలో కూడ రాదని దేశ ప్రధాని గా మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు తిరిగి బీజేపీ ని గెలిపిస్తాయన్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా భారతీయులకు ఉచితరేషన్ పంపిణీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు నిర్మాణం, జల్ జీవన్ మిషన్ కింద 14 కోట్లకు పైగా ఇండ్లకు అందుతున్ననల్ల నీరు, 51 కోట్ల కంటే ఎక్కువ జండా ఖాతాలను తెరిచి బ్యాంకింగ్ వ్యవస్థకు పేదలను అనుసంధానం చేయడం, భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ డిజిటల్ లావాదేవీలలో నెంబర్ వన్ గా ఉంచడం, ఇలా అనేక పథకాలు పెట్టి ఇప్పటికే ప్రజల మనసులను దోచుకున్నారని ప్రజలు మోడీ వైపే ఉన్నారని అన్నారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పల శారద ఇవి రమేష్, తాంద్ర వినోద రావు, దేవకి వాసుదేవరావు, గంటేల విద్యాసాగర్, నంబూరి రామలింగేశ్వరరావు, తదితరులు ఉన్నారు

# భైరవనపల్లి లో గొర్రెల సోసైటీ పాలకవర్గం ఏకగ్రీవం



**అధ్యక్షుడు గా మల్లేబోయిన ఉపేందర్ ఎన్నిక**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధి లోని బైరవునిపల్లి శ్రీ మురళీకృష్ణ ప్రాధమిక గొర్రెల పెంపకందారుల పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవం గా ఎన్నికైయ్యారు. మొత్తం ఏడుగురు సోసైటీ డైరెక్టర్లు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మంగళవారం నూతన కమిటి ఆఫీస్ బేరర్లు ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి,జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి. హెచ్.రవికుమార్ సమక్షంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షుడు గా మల్లేబోయిన ఉపేందర్,ప్రధాన కార్యదర్శి గా నూక వెంకటేశ్వరరావు. ఆఫీస్ బేరర్స్ గా కనకబండి కనకనాగరాజు,బాలిన కృష్ణరాజు,చల్లా కృష్ణ, పొదిల గురులక్ష్మి,బొమ్మ కృష్ణవేణి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మల్లేబోయిన శ్రీనివాసరావు,కనకబండి రమేష్,కనకబండి సీతారాములు,నూక హనుమంతరావు,బాలిన నారాయణ,చంద్రకాని మధు,వెంకటప్పయ్య, మల్లెబోయిన సైదులు,బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని గ్రామపంచాయతీ కార్యదర్శి కే.నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు.

## అటవీ శాఖ విశ్రాంత ఉద్యోగికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్**...పెనుమల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు కి తీవ్ర గాయాలు అయ్యాయి. వియ్యం బంజర్ గ్రామానికి చెందిన అటవీశాఖ విశ్రాంత ఉద్యోగి వేముల వెంకటేశ్వరరావు రంగారావు బంజర గ్రామంలోని మామిడి తోటకు నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రంగరావు బంజర్ వద్ద గుర్తు తెలియని వాహనం డి కోట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు హైవే అంబులెన్స్ లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం కుటుంబ సభ్యులు సత్తుపల్లి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిర మండలం పరిధిలోని నిధానపురం,సిరిపురం గ్రామాలలో మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన మండల ప్రజా పరిషత్ నిధులతో సి.సి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎంపిపి మొండెం లలిత ఎంపీడీఓ, సిరిపురం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,వేమి రెడ్డి రెడ్డి లక్ష్మారెడ్డి స్థానిక ఎంపీటీసీ నంద్రు కుమారి మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ నిదానపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ వీరారెడ్డి షేక్ జాకీర్ హుస్సేన్ అమరవాది సత్యనారాయణ రెడ్డి వెంపటి రమేష్ బాధ కోటిరెడ్డి రాధాకృష్ణారెడ్డి గుండా లక్ష్మి బాధా పద్మ దేవరాజు వెంకటరత్నం ఇర్మియ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వనమా పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీరాల వెంకటేశ్వరరావు గ్రామ సెక్రెటరీ శ్రీను సిరియాల వెంకటేశ్వర్లు, కనకపుడి పెద్ద బుచ్చయ్య మరియు కంభంపాటి సునందరావు, కంటిపూడి పున్నయ్య, మన్నేపల్లి గురునాథం, మన్నేపల్లి వెంకన్న , నంద్రు విజయరావు, కనకపుడి బార్ వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రసాద్, నల్లమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం సూర్య బ్యూరో: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఎన్ఎస్‌యుఐ జిల్లా కమిటీ ఎన్నిక




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ గా ఆకాష్ నాయుడు, ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షులు గా పేరం యశ్వంత్ వర్ధన్, జిల్లా కోఆర్డినేటర్ గా నితిన్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ విద్యార్థులకు అండగా నిలవాలని, విద్యార్థుల సమస్య పట్ల వెంటనే స్పందించాలని వారికి ఉత్తర్వులు జారీ చేయడం చేస్తూ జాయిన్ ఎన్ ఎస్ యు ఐ లోగోని ఆవిష్కరించడం జరిగింది. మున్సిపాలిటీ అధికారుల తీరుని ఖండిస్తూ ఖమ్మం నగరంలోని సెంచరీ స్కూల్ పక్కనున్నటువంటి దుకాణంలో సిగరెట్, మందు లాంటివి అమ్ముతున్నారని తెలిసి వాటిని వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది,తక్షణమే కలెక్టర్ స్పందించి మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలను ఇచ్చినప్పటికీ వారు స్థానిక బిఆర్ఎస్ కార్పొరేటర్ తో కుమ్మక్కై దానిని తొలగించకుండా కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా వారి ఇష్టానుసారం వ్యవహరిస్తు స్థానిక ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా విద్యార్థులను తప్పుడు మార్గంలో ప్రయాణించే విధంగా పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. తక్షణమే పరిస్థితులను సమీక్షించి,వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావిద్ గారు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేగినాటి ఉదయ్ , ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్ , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ ఆదర్శ్ నాయుడు నగర కార్పొరేటర్ సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శీలం శ్రీనివాస్, ఈశ్వర్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాధికారులకు శిక్షణా కార్యక్రమం

### వసతి గృహాల్లో విద్యార్థులకు మానసిక ఒత్తిడి భావోద్వేగాల నియంత్రణపై శిక్షణ



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్ ఆర్.డి ఇనిస్టిట్యూషన్ , ఖమ్మం అధ్వర్యంలో శిక్షణ, సాంకేతిక అభివృద్ధి కేంద్రం, ఖమ్మంనందు రెండు రోజుల పాటు 27, 28 న ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వసతి గృహ సంక్షేమాధికారులకు, శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.వసతి గృహములలో ఉండే పిల్లల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు యుక్త వయస్సుల వచ్చే సమస్యలు, భావోద్వేగాల నియంత్రణ, సమస్యల నిర్వహణ, పరిక్షల భయం బత్తిడి నిర్వహణ, మానిసిక ఆరోగ్యం, స్వీయ హని, నిరాశ, ఆత్మ- హత్య ఆలోచనలు (పిల్లలలో), తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం కె సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఖమ్మం , వి.ఆనంద్ కుమార్, ప్రాంతీయ ట్రైనింగ్ మేనేజర్, డాక్టర్ ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఇనిస్టిట్యూషన్, ఖమ్మం డాక్టర్ వి. సదానందమ్, సైక్రియాట్రిస్ట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఖమ్మం, సహాయ ఎస్సీ అభివృద్ధి (సంక్షేమ) అధికారులు, ఖమ్మం, మధిర, కొత్తగూడెం,పాల్వంచ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి వసతిగృహ సంక్షేమధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్ఎస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్ సిసి యూనిట్ల ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్** ఫిబ్రవరి 27 ఖమ్మం నగరంలోని డి ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి యూనిట్ల ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ప్రారంభించారు. రక్త దాన శిబిరాన్ని జిల్లా ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం అధికారి " డాక్టర్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు ."రక్త దానం చేయడం వలన 3 నిండు ప్రాణాలని కాపాడినట్లు అవుతుందని,రక్త దానం చేయడం వలన మనకు తెలియకుండానే ఎందరికో ప్రాణాధాతలం అవుతామని ప్రతి ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి వాలంటీర్లు రక్త దానం చేయుట బాధ్యతగా స్వీకరించాలని ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి కోరారు . జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యాలయ బ్లడ్ బ్యాంకు కార్యనిర్వాహకులు డా.బాలు మాట్లాడుతూ "రక్త దానం చేయుటకు ఎవరు భయపడవలసిన అవసరం లేదని ఆరోగ్యవంతులైన ప్రతి వారు రక్త దానం చేసి ఇతరుల ప్రాణాలను ఆరోగ్యాలను కాపాడే అదృష్టంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి అధికారి నాయక్ సుబేదార్ బావక్ పాటిల్ మాట్లాడుతూ ఎన్సిసి లో చేరిన ప్రతి క్యాడెట్ కూడా రక్త దానం తన భాద్యతగా స్వీకరించాలని కోరారు. రక్త దానం పై ఉన్న అపోహలను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వి. మోహన్ రెడ్డి, ఛైర్మెన్ శోభా మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి. నాగేశ్వరావు, ఎన్ సిసి ఆఫీసర్, పి. రమణరావు, ఎన్ఎస్ఎస్ ఏపీవో లు బి.వెంకటకృష్ణ, ఎం. యాదగిరి తో పటు విద్యార్థులు రక్త దానానికి ఉత్సహాంగా పాల్గొన్నారు

## నాడు మాట ఇచ్చాడు నేడు నెరవేర్చాడు

### వేపకుంట్ల గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్
ఫిబ్రవరి 27 రఘునాథపాలెం మండలం త్రాగడానికి నీరు అల్లాడుతున్న వేపకుంట్ల గ్రామ ప్రజల ఇబ్బందులను గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అర్వికట్ల ప్రేమ్ కుమార్, బండి నాగేశ్వరరావు, ఆర్వికట్ల సుధీర్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, ఉప్పెర్ల రామయ్య ఆధ్వర్యంలో గత పదిహేను రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ సహకార



చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి త్రాగు నీటి ఎద్దడిపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను తీర్చాలని ఆదేశించారు మంత్రి తుమ్మల ఆదేశానుసారం వేపకుంట్ల గ్రామంలో 7.5 హార్స్ పవర్ బోర్ మోటార్, పైపులను అమర్చడం జరిగింది దీనితో గ్రామ ప్రజలు అడిగిన వెంటనే మా దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, అధికారులకు రుణపడి ఉంటామనీ హర్షం వ్యక్తం చేశారు

## వైరా మున్సిపాలిటీ లో రాష్ట్రంలోనే అధిక ఇంటి పన్నులు

### 98 లక్షల నుంచి మూడు కోట్ల రూపాయలు కు టార్గెట్ పెంచిన ప్రభుత్వం

### -ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి

### ఎసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు.



వైరాసూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లోనే వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారం ఎక్కువ ఉందని ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ 98 లక్షల రూపాయలు నుంచి 3 కోట్ల రూపాయలు పన్నులు టార్గెట్ నిర్ణయం ఎలా చేశారు అని ప్రశ్నించారు, ఇంటి పన్నులు చూసి ప్రజలకు గుండె పోటు వస్తుంది అని అన్నారు, ఒకే మాదిరిగా ఉన్న నివాసాలకు 500 నుంచి 5000 వరకు బ్రహ్మణపల్లి బోడేపూడి కాలనీ, గండగలపాడు, లాలాపురం నిరుపేదలు నివాస గృహాలలో కొన్ని కుటుంబాలు కు ఐదు వేల రూపాయలు నుంచి పది వేల రూపాయలు ఇంటి పన్నులు జెనరేట్ అయింది అని గత సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించిన వారికి కూడా అదనపు చార్జీలు భారం వేస్తున్నారు అని రాంబాబు తెలిపారు వైరా మున్సిపాలిటీ 2018 లో నూతనంగా ఏర్పడిన సమయంలో ఐదు సంవత్సరాలు ఇంటి పన్నులు పెరగవు, అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలసీజ్



సూర్య ప్రతినిధి ఖమ్మం నంబర్ ప్లేట్ లేకుండా నగరంలో చక్కర్లు కొడుతున్న 44 వాహనాలను ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా మంగళవారం ఖమ్మంలోని పలు కూడళ్ళలో నెంబరు లేకుండా, రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై కేసు నమోదు చేసి జరిమానా విధించారు నెంబరు ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన ఓ స్పోర్ట్స్ బైక్ పై కేసు నమోదు చేసేందుకు ఖమ్మంవన్ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్,మాస్క్ లు వేస్తున్నారు హెల్మెట్లు తగిలిస్తున్నారు.కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారు ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని,నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్‌లను కలిగిన వాహనాలపై 420/511 ఎంవి చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి నెలలోనే 203 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని, మళ్లీ పునరావృతం ఆయితే కేసులు నమోదు చేస్తునట్లు తెలిపారు.



# జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డిడి మణెమ్మను అడ్డుకున్న విద్యార్థి సంఘాలు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ట్రైనింగ్ వై టి సి సమావేశానికి మంగళవారం హాజరైన డిడి మణెమ్మను పి డి ఎస్ యు,ఎస్ఎఫ్ఐ,పి డి ఎస్ యు వామపక్ష విద్యార్థి సంఘాలు అడ్డుకున్నాయి.జిల్లా వ్యాప్తంగా హాస్టల్ వర్కర్స్ సమ్మెకు పిలుపునివ్వడంతో జిల్లాలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు వండిపెట్టే వారులేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యార్థులు ఏమీ తినకుండానే ఉన్నారని, హాస్టల్ వర్కర్స్ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించి తక్షణమే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ జిల్లా గిరిజన సంక్షేమం శాఖ అధికారి డిడి మణెమ్మ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ట్రైనింగ్,ఇల్లందు వైటీసీ లో ఉండగా మీటింగ్ ను వామ పక్ష విద్యార్థి సంఘాలైన విద్యార్థి సంఘాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిడి మనెమ్మ మాట్లాడుతుండగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాకే మీటింగ్ కొనసాగించాలని విద్యార్థి సంఘాల నాయకులు వాగ్వాదానికి దిగారు. హాస్టల్ వర్కర్లు సమ్మెలో ఉంటే విద్యార్థులు ఉదయం నుండి తిండి తినకుండా ఉన్నా కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని, అధికారుల నిర్లక్ష్యం నశించాలని కోరుతూ పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల నేతలు నినాదాలు చేశారు. కార్మికుల వేతనాల విషయం ప్రభుత్వం చేయాల్సిన పని అంటూ సముదాయించే ప్రయత్నం డిడి చేసినా సమస్య పరిష్కరించాకే కదలాలని విద్యార్థి సంఘాల నేతలు అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు ఎ. సాంబ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బయ్యా అభిమన్యు, పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ డిడి తో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. రేపటి లోగా సమస్యను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను డిడి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో హాస్టల్ వర్కర్ల సమ్మెకు సంబంధిత సమస్యలను పరిష్కరిస్తామని, వారి డిమాండ్స్ పరిష్కరించేందుకు హైదరాబాదులో శాఖ పరిధిలో చర్చలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. దీంతో విద్యార్థి సంఘాలు శాంతించి డిడి మణమ్మకు సహకరించారు.

## గురుకులం బాలికలకు ఎగ్జామ్ కిట్స్ అందజేత




– ఐటీసీ బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో.

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–ఐటీసీ భద్రాచలం మహిళా సమితి (బి.ఎం.ఎస్ ) ఆధ్వర్యంలో స్థానిక గిరిజన గురుకులంలో ఇంటర్, టెన్త్ పరీక్షలకు హాజరయ్యే దాదాపు 725 మంది బాలికలకు ఎగ్జామ్ కిట్ ( ఫ్యాడ్, పెన్స్, స్కెచ్ పెన్స్, రబ్బర్, స్కేల్, పౌచ్ ) అందజేశారు.ఈ సందర్భంగా బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ టి.సునీత మెహంతి, రేష్మ శర్మ, ప్రతిభ మనోజ్ లు మాట్లాడుతూ...భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు అన్నీ రంగాలలో రానించటం తమను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే గిరిజన పిల్లలను ప్రోత్సహించేందుకు ఎగ్జామ్ కిట్స్ అదిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం పిల్లలు సద్వినియోగం చేసుకొని ఇంటర్, టెన్త్ పరిక్షలలో చక్కని మార్కు లు సాదించాలని తెలిపారు.భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం. దేవదాస్ మాట్లాడుతూ...తమ పిల్లలను ప్రోత్సహిస్తూ ఎంతగానో ఉపయోగపడే పరీక్షలకు సంబంధించిన కిట్లను ఐటిసి బిఎంఎస్ నిర్వాహకులు అందజేయటం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల అధ్యాపకులు, టీచర్స్, నాన్ టీచింగ్ స్టాప్, బిఎంఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి అవగాహన సదస్సులో తహసిల్దార్



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలో ఓటర్ నమోదు అవగాహన సదస్సులో అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ స్వర్ణ. మారుమూల ఏజెన్సీ గ్రామాలైనటువంటి వేములూరు, మనుబోతులపాడు, క్రింది గుంపు, పోడియం నాగేశ్వరరావు, గంగరాజు, మల్లయ్య గుంపులలో, గుండ్లమడుగు ఆదివాసి గ్రామాలలో ప్రజలకు ఓటు నమోదు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రషీద్, ఆర్ ఐ రాజేష్, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు సకాలంలో హాజరు కావాలి ప్రిన్సిపాల్

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి మార్చి 20 వరకు జరిగే పరీక్షలకు కళాశాలలో పూర్తిగా ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్య ప్రకాష్ తెలియజేశారు. విద్యార్థులు సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు కళాశాలలోకి 8:30 కి లోపే చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినప్పటికీ ప్రవేశం ఉండదని ఆయన తెలియజేశారు.



## అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–అధిక ధరలకు ఎరువులను అమ్మితే యజమానులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పర్యటించి పలు పంటలను పరిశీలించి, ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామవరం, పెద్దిరెడ్డిగూడెం గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించి అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగులు, తెల్ల కంకి వ్యాధులను గుర్తించారు. వాటికి నివారణగా ఏ మందులు పిచికారి చేయాలో తెలియజేశారు. అనంతరం పలు గ్రామాల్లోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను, స్టాకును పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల షాప్ యజమానులు ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్నట్లయితే రైతులు జిల్లా వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ విస్తారణ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.


## బారాజల కర్మాగారం నిర్వహించిన భద్రత అవగాహన సదస్సులో ఎంపీపీ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- జగ్గారం ప్రాథమిక పాఠశాలలో హెవీ వాటర్ ప్లాంట్ వారు ఏర్పాటు చేసిన భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత. అనంతరం కర్మాగార ఉద్యోగి శాంతాబాయి పాఠశాలకు వితరణగా ఇచ్చిన వాటర్ రిఫ్రిజిరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి భాస్కర్, భద్రత విభాగ ఉద్యోగులు మురళి కృష్ణ,సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఆరోగ్య, మండల అభివృద్ధి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలో దోమలు విపరీతంగా ఉండడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అవి కుట్టిన చోట దద్దుర్లు, విపరీతమైన దురదలు పలు రకాలైన స్కిన్ ఎలర్జీలు వస్తున్నాయని, గ్రామాలలో నివాసంలో జాగ్రత్త తీసుకున్నప్పటికీ విపరీతంగా ఇళ్లల్లో ప్రవేశిస్తున్నాయని, ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారులు, హెల్త్ అధికారులు వెంటనే పర్యవేక్షణ చేసి, మండల పరిధిలో అన్ని గ్రామాలలో, మురికిగుంటలను, ఖాళీ స్థలాల్లో ఉన్నటువంటి చెత్తాచెదారాలను తొలగించాలని అంతేకాకుండాదోమల మందులను పిచ్చికారి చేయించాలని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుంది

**-బిఆర్ఎస్ బిజెపిని బొందపెడతాం**

**-ఐఎన్‌టియుసి నేత శంకర్ నాయక్**





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయటంతో పాటు బిఆర్ఎస్, బిజెపిని రానున్న ఎన్నికల్లో బొందపెట్టి తీరుతామని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఊపందుకుంటుందని రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయ యాత్ర కు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నానని తన గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండలంలో గతంలో సింగరేణి కంపెనీ లిమిటెడ్ ఎక్స్‌ప్లోరేషన్ విభాగం ద్వారా సర్వే నిర్వహించిన ప్రాంతాల్లో భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి నీ గత ప్రభుత్వం దివాలా తీయించిందని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కి పూర్వ వైభవం తీసుకు వస్తుందని అన్నారు. గుండాల మారుమూల ప్రాంతంలో ఈ ప్రాంత ప్రజల అవసరాల నిమిత్తం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయటంతో పాటు గుండాలలో ఐటిఐ ఏర్పాటు చేయటం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మైదాన ప్రాంతాలకు దీటుగా గుండాల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఆ విధంగా అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను విస్మరించి న్యాయం కోసం పోరాడుతున్న రైతులపై బుల్లెట్లు దించుతుందని ఆరోపించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో అనేకమంది ఆశావాహులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి టికెట్ ఆశిస్తున్నారని తాను కూడా మహబూబాబాద్ పార్లమెంటుకు అన్ని అర్హతలు ఉండి విద్యాధికుడైన తనకు అవకాశం కల్పించాలని కోరారు. తనకు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు రాష్ట్ర నాయకత్వం అండదండలు ఉన్నాయని అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్య క్షేత్రానికి కెసిఆర్ ప్రభుత్వం 100 కోట్ల ప్రకటించి మొండిచేయి చూపిందన్నారు. వరదల సమయంలో 1000 కోట్లు హామీ ఇచ్చి నేటికీ అమలుపరచలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక బద్ధంగా 2000 కోట్లతో దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా గిరిజన జాతరైన మేడారం అభివృద్ధికి 1000 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసి అభివృద్ధి పరుస్తామన్నారు. అదేవిధంగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, ఈసం పాపారావు, ఎస్కె ఖదీర్, అజ్మీర మోహన్, పూనెం సమ్మయ్య, ఎస్కె అబ్దుల్ నబీ , ఎస్ కే ఖాసీం, ఈసం సమ్మయ్య, వాంకుడోత్ రమేష్, సంపత్, బానోత్ రమేష్ నాయక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర సారపాక వారి ఆధ్వర్యం లో గాంధీనగర్ శ్రీ సత్య సాయి స్కూల్ లో పర్యావరణ పరిరక్షణ ను పెంపొందించే దిశగా మంగళవారం.మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జయంత్ కుమార్ దాసు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యము, పరిరక్షణ గురించి తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి యాగి చంద్ర శేఖర్, నగమల్లేశ్వరరావు, సాయిరాం, ప్రతాప్, సుధాకర్ రెడ్డి, భాస్కరరావు , ఏసోబు నీలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి. బి షేక్ యాకూబ్ షావలి




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు మార్చి3 న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయా లనే ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ జనరల్ బాడీసమావేశం లో షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా గుజరాత్ కు చెందిన కొంతమందికి కట్టబెడుతున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తించి కాళు కడిగి మరి మోడీ ప్రచారం చేసుకున్నారని తెలిపారు.దీనితో కార్మికుల జీవితాలు బాగుపడవన్నారు. స్వచ్ఛభారత్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని,24 గంటలు మురికిలో మురికయ్యి పనిచేస్తున్న కార్మికులకు 15వేల రూపాయల జీతం దాటడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.పిఐ ఎంఎల్ ప్రజా పంద తోపాటు మిగతా రెండు విప్లవ పార్టీలు ఐక్యత మహాసభల సందర్భంగా మార్చి3 వ తారీకున ఖమ్మంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని కార్మికులందరు ఈ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం ఎంకన్న,నాయని కృష్ణ కుమార్, బోయపోతుల వెంకన్న,ఉమా సంధ్య,వరలక్ష్మి భారతి, భూలక్ష్మి, ఉప్పరి కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ మృతి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని రో ళ్ళపాడు సమీపంలో మంగళవారం మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన. టేకులపల్లి ఎస్ఐ కథనం ప్రకారం ఎస్సై షేక్ సైదా రాహుఫ్ తొమ్మిదో మేలు తండా గ్రామపంచాయతీ పరిధిలోగలకోటల్ల గ్రామానికి చెందిన ఈసం భద్రమ్మ (60) మతిస్థిమితం లేక మద్యం సేవిస్తూ అప్పుడప్పుడు, ఇల్లు వదిలిపెట్టి వెళ్ళిపోయి కొద్ది రోజులకు తిరిగి వచ్చేదని, సోమవారం ఉదయం కూడా ఇంటి నుంచి వెళ్ళిందని ,రెండు రోజుల్లో తిరిగి వస్తుందిలే అని కుటుంబ సభ్యులు అనుకున్నారని, మంగళవారం రోళ్లపాడు సమీపంలో ఓ చేనులో మృతి చెంది కనిపించారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్ సైదా రహూఫ్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి, శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఇల్లెందుకు తరలించినట్లు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి భర్త నీలం, ఒక కూతురు ఉన్నారు.



# అడవులను కాపాడుకుందాం

**- ములకలపల్లి అటవీ రేంజ్ అధికారి రవికిరణ్**

**- వలస ఆదివాసీలకు అవగాహన**

**- కొత్త ప్లాంటేషన్ నిర్మాణ ప్రాంతం పరిశీలన**



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్): అడవులను కాపాడుకోవాలని ములకలపల్లి అటవీ రేంజ్ అధికారి రవికిరణ్ కోరారు. మంగళవారం గుండాలపాడు అటవీ ప్రాంతంలో పోడు సాగులో ఉన్న వలస ఆదివాసీల పోడు భూములను సందర్శించి వారితో సమావేశం నిర్వహించారు. అడవులను నరికితే వచ్చే అనర్థాల గురించి వారికి వివరించారు. అటవీ హక్కుల క్రింద పోడు పట్టాలు పొందిన వారు ఆ ప్రాంతానికే పరిమితమై సాగు చేసుకోవాలని కోరారు. అడవుల మధ్యలో వ్యవసాయం చేసేవారు చుట్టూ ఉన్న అడవిని జాగ్రత్తగా కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తుచేశారు. ఎవరైనా కొత్తగా పోడు సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో వలస ఆదివాసీల సహకారంతో కొత్త ప్లాంటేషన్ ఏర్పాటు కోసం వారితో చర్చించారు. ప్లాంటేషన్ కోసం సహకరించాల్సిందిగా కోరారు. సుమారు 50 హెక్టార్లలో 2024-2025 సంవత్సారానికి గాను కొత్త ప్లాంటేషన్ నిర్మాణం జరిగే ప్రాంతాన్ని సిబ్బందితో కలసి పరిశీలించారు. అటవీ సెక్షన్ అధికారి కోటేశ్వరరావు, నీలమయ్య, భాస్కర్, వెంకన్న, పద్మ పాల్గొన్నారు.



## కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం .సిఐటియు.




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లిమండలంలోనిపిఎంహెచ్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని, ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని,డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మెను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబిమంగళవారం ప్రారంభించారు.వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ ఎఫ్ ఐ నేతలు కడుదుల వీరన్న, వీరభద్రం ,అభిమన్యు సంఘీభావం తెలిపారు.ఈ సమ్మె లో కుంజ జయ, ఈసం స్వరూప,హలావత్ అనిత, పాయం విజయ భారతి, తోలెం సుజాత, తాటి భారతి తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఎంపిపి పై నెగ్గిన అవిశ్వాసం

**-ఎంపీపీ పదవిని కోల్పోయిన భూక్యా విజయలక్ష్మి**



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)- సుజాతనగర్ ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి (బీఅర్ఎస్) పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండలంలో మొత్తం 8 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఈ నెల 6 వ తేదీన బానోత్ అనిత వైస్ ఎంపీపీ,కసనబోయిన భద్రం,బానోత్ విజయకుమార్,భూక్య పద్మావతి,బత్తుల మానస ఈ ఐదుగురు ఎంపీటీసీలు కొత్తగూడెం ఆర్డీఓ ఎదుట అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించారు.దీనికి గాను మంగళవారం మండల కేంద్రం లోని ఎంపిడిఓ ఆఫీసు నందు ఏర్పాటు చేసిన బల ప్రదర్శన సమావేశంలో అవిశ్వాసానికి ఈ ఐదుగురితోపాటు మూడు గణేష్(ఎంపీటీసీ)కూడా హాజరై 6 గురు సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.ఈ అవిశ్వాస తీర్మానానికి ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి మరియు పెద్దమల్ల శోభరాని(ఎంపీటీసీ) గైర్హాజరు ఐయ్యారు.దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు డిఆర్వో రవీంద్రనాథ్ ప్రకటించి తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకి పరీక్షలే పునాది

**-ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా వ్రాసేందుకు అన్ని ఏర్పాట్లు**

**-విద్యార్థులకు విషెస్ తెలియజేసిన కలెక్టర్**



**కొత్తగూడెం కలెక్టరేట్ , సూర్య (మేజర్ న్యూస్)**–నేటి నుండి ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు విషెస్ తెలియజేస్తూ కలెక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటన జారీ చేశారు. ఉజ్వల భవిష్యత్తు పునాది వేసే ఈ పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా వ్రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి వత్తిళ్లకు గురి కావద్దని, భయపడద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు ప్రత్యేకంగా 14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. ఏదైనా సలహాలు సూచనలు కొరకు రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన 040-24601010, 040-24655027 నెంబర్లకు కానీ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన 7997994366, 8919961013, 9441817478 కంట్రోల్ రూమ్ నెంబర్లకు కానీ, కాల్ చేసి సమస్యలను, సందేహాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని ఆమె చెప్పారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, విధులు నిర్వహించే సిబ్బంది, ఎవరు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, తీసుకెళ్లడానికి అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు ఏదేని ఆరోగ్య సమస్య ఏర్పడితే తక్షణమే పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య శిబిరంలో వైద్య సేవలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేయవద్దు అని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని, ఉదయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతి లేదని ఆమె చెప్పారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆమె స్పష్టం చేశారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా %ఫ్ట్రిజూర్:ంఎఅవఎస్త్రస్త్ర. స్త్రశీజ. అఅ% వెబ్ సైట్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై ఎలాంటి సంతకాల అవసరం లేదని, నేరుగా అనుమతిస్తారని ఆమె తెలిపారు.

# పటిష్ట నిఘా మధ్య పదవ తరగతి పరీక్షలు

**-మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు**

**-హాజరుకానున్న 12,341 మంది విద్యార్థులు**

**-దివ్యాంగులకు ప్రత్యేక రూములో పరీక్షలు**

**-అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**

**-పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు ...అధికారులను హెచ్చరించిన కలెక్టర్ ప్రియాంక అలా**






కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్ డెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్, జాయింట్ కస్టో డియన్స్, రూట్ ఆఫీసర్స్ తో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. మొత్తం 12,341 మంది విద్యార్థులు అందులో 5900 మంది బాలురు 6441 మంది బాలికలు పరీక్షకు హాజరు కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు 303 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రశ్న పత్రాలు భద్రపరచడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, 73 మంది చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు 73, 720 మంది ఇన్విజిలేటర్లు, 5 ఫ్లయింగ్ స్పాట్స్ బృందాలు విధులు నిర్వహించనునట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను అధికారులకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని చెప్పారు. మున్సిపల్ పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మంచినీరు పరిశుద్ధ కార్యక్రమం ఆదేశించారు. పరీక్ష కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి ఏర్పాట్లును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలు జవాబు పత్రాలు తీసుకెళ్ళు అత్యంత జాగ్రత్త వహించాలని ఏదైనా పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ఆమె తెలిపారు. విద్యార్థినిలను తనిఖీ చేయుటకు మహిళ కానిస్టేబుల్ లేదా మహిళ ఉపాధ్యాయురాలిని విధిగా మరుగుదొడ్ల నిర్వహణ తిరును పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగులకు ప్రత్యేక రూములో కేటాయించాలని చెప్పారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్ష పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డీఈవో వెంకటేశ్వర చారి, చీఫ్ సూపర్ డెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్, జాయింట్ కస్టో డియన్స్, రూట్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దారుగా ముజాహిద్ బాధ్యతలు స్వీకరణ

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)–నూతన తహసీల్దారుగా మహమ్మద్ ముజాహిద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు బూర్గంపాడు తాసిల్దారుగా గతంలో విధులు నిర్వహించారు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆళ్లపల్లి మండలానికి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ అనూష ఆర్ఐ రామయ్య మిగతా సిబ్బంది శాలువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండి ముజాహిద్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని అలాగే మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2 కె వాకథాన్

**–జెండా ఊపి ప్రారంభించిన జిల్లా విద్యాశాకాధికారి వేంకటేశ్వరాచారి**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన 2 కె వాకథాన్ ను జిల్లా విద్యాశ్షాధికారి వేంకటేశ్వరాచారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ ప్రభుత్వ ఆశ్రమ హై స్కూల్, పాల్వంచ నుండి దమ్మ పేట క్రాస్ రోడ్ మీదుగా జరిగింది. మేలుకో మేలుకో, ఓ కస్టమర్ మేలుకో తెలియని లింకులు నొక్కొద్దు – ఓ.టీ.పి లు చెప్పొద్దు, ఆర్థిక మోసం జరిగిందా – వెంటనే ఫోన్ కొట్టు 1903 వంటి ఆలోచనాత్మక నినాదాలతో ఈ వాకథన్ సాగింది. విద్యార్థులు చిన్న వయసు నుండే ఆర్థిక క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ (ఎఫ్.ఐ) రాజ బాబు, మేనేజర్లు బాలకృష్ణ, జగన్, రాజేందర్, దిలీప్ శుక్ల, జిల్లా విద్యాశాఖ అధికారులు నాగరాజ శేఖర్ , సైదులు , పాఠశాల సిబ్బంది, వివిధ బ్యాంకుల సిబ్బందితో పాటు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అండగా ఉండాలి

**–దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు.**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో జరగని భద్రాచలపట్టణం, పల్లెలు, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో నే జరుగుతున్నాయని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు అన్నారు. భద్రాచలం పట్టణంలో గల ఏ ఏం సి కాలనీ నందు దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మంగళవారం దాసరి శాంతయ్య అధ్యక్షతన జరిగిన దళిత ప్రజా సంఘం సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో పదేండ్లు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం దాసుకోవడం దోచుకోవడమే తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతనే భద్రాచలం గోదావరి కరకట్ట పనులు వివిధ పలు అభివృద్ధి పనులు ప్రారంభించారని, భద్రాచల పట్టణ ప్రజలు గోదారి వరదల వల్ల నష్టపోతున్న, లోతట్టు ముంపు ప్రాంతాల కాలనీల కు శాశ్వత పరిష్కారంగా కరకట్ట అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రారంభించడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అర్థమవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, ఇంటింటికి 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ పథకం అమలు, కొత్తవారికి రేషన్ కార్డులు అందజేయాలని, బీదల అభివృద్ధి లక్ష్యముగా చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు. గతంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇందిరమ్మ ఇండ్లుగా మార్పు చేసి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేసే కార్యక్రమం కూడా అమలు చేయాలని ప్రభుత్వాని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరలేదని, గత పదేళ్లు అధికారములో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వాన్నిప్రజలు ఇంటికి సాగ నంపి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని ప్రజా సంక్షేమ%శీ%, అభివృద్దే ద్యేయంగా ప్రభుత్వం పని చేసి ప్రజా విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోకుండా ఉండాలని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బిసి, మైనార్టీ కి చెందిన బీదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందే విధముగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి దశమి బాబు, కనకరాజు, మురికి శీను ,కొంగ సాగర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



– ప్రిన్సిపాల్ ఎన్. శేషుబాబు




పినపాక సూర్య (మేజర్ న్యూస్)–ఇంటర్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 28 నుంచి మార్చి 20 వరకు ఐపిఈ – 2024 పరీక్షలు జరగనున్నాయి. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 28 నుంచి జరగబోవు ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శేషుబాబు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 280 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 281 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులు కూడా ఈ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతి నిరాకరించబడుతుందని , విద్యార్థులు సకాలంలో ఉదయం 8:30 గంటల లోపు తప్పని సరిగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి కళాశాల చుట్టుప్రక్కల 144 సెక్షన్ ఉండనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పివివిఎస్ఎన్. మూర్తి వ్యవహరించనున్నారు. పరీక్షా కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేయడానికి సహకరించిన వైద్య , రెవిన్యూ , పంచాయతీ రాజ్ , పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లందులోఘనంగా అంగరంగ వైభవంగా జరిగిన సేవాలాల్ జయంతి ఉత్సవం






ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మంగళవారం సద్గురు బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్మహారాజ్ 285వ జయంతి ముగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా అత్యంత ఘనంగా జిల్లా ఉన్నత అధికారుల ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో జరిగాయి. ముందుగా బోజు గురు ఆధ్వర్యంలోబండగోరు యజ్ఞం జరిగింది.అనంతరం ప్రవీణ్ నాయక్,రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలోఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు బలరాం నాయక్ ,బంజారా అగ్ర నాయకుడు బెల్య నాయక్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మాట్లాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ముగింపు వేడుకలను ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో జరుపుకోవడం అత్యంత ఆనందదాయకమని ఆయన అన్నారు. భారతదేశ వ్యాప్తంగా సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ అత్యధిక సంఖ్యలోభక్తులు ఉన్నారని ఆయన ఇచ్చిన సందేశాన్ని బంజారా బిడ్డలే కాకుండా ప్రతి ఒక్కరు పాటించాల్సిన అత్యుత్తమ సందేశాన్ని ఆయన ఇచ్చారన్నారు. అబద్ధం ఆడరాదని దొంగతనం చేయరాదని మద్యం,మౌసం ముట్టుకోరాదని దీంతో ఆరోగ్యంతో పాటు పవిత్రమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు రెండు కోట్లను ఇచ్చిందన్నారు. నియోజవర్గంలో అన్ని మండలాలలో అన్ని తండాలలో సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకొని చివరగా ఇల్లందు నియోజకవర్గం కేంద్రంలో గోవింద్ సెంటర్ నుండి జెకె సింగరేణి హై స్కూల్ వరకు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి శోభాయాత్రను జరుపుకున్నామని,సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఇంత గొప్పగా జన సందోహం మధ్య సేవలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలను జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. రానున్న కాలంలో సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలను గ్రామాలలో తండాలలో మరింత ముందుకు తీసుకుపోవాలని నేటి యువతకు ఆయన సందేశాలను వివరించాలని ఎమ్మెల్యే కోరం కోరారు.సేవాలాల్ వివరించిన సందేశంలో 50% పాటించిన ఈ సమాజం బాగుపడుతుందని ఈ దేశం ఉన్నత స్థాయిలో ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి మరికొంత నిధులను ఇచ్చినట్లయితే ఇంకా గొప్పగా జరుపుకునే అవకాశం ఉండేదని ఆయన అన్నారు. ఈ జయంతి ఉత్సవాలలో బంజారా నాయకులు కోరిన విధంగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో సంతు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ గుడిని నిర్మించేందుకు స్థలంతో పాటు కొంత బడ్జెట్ను కేటాయించాలని కలెక్టర్ గారిని మీ ద్వారా కోరుతున్నానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.ఎస్.పి నందకుమార్, సీఐ టీ కరుణాకర్, ఏఎస్ఐ గని, ఎస్సై సుబ్బారావు, ఇల్లందు ఎమ్మార్వో కోట రవికుమార్ మునిసిపల్ కమిషనర్ నవీన్, ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్, ఎంపీ ఓ చిరంజీవి, స్పెషల్ ఆఫీసర్, బంజారా నాయకుడు నామ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదరపల్లి అనసూయ,టి పి సి సి రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రముఖ వెజిటబుల్ వ్యాపారి జానీ సెట్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్,కౌన్సిలర్అంకపాటి నవీన్ కుమార్, ఈశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లసూర్యం, చిల్లా శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మాదారమ్మ, బంజారా నియోజవర్గ ముఖ్య నాయకుడు రాంబాబు, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టళ్ల ఔట్ సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం - సీఐటీయూ



ఇల్లెందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–పీఎంహెచ్ హాస్టల్లో ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని, ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని,డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ ఉషా,రాణి,విమల,పద్మ,జయ,లక్ష్మీ,దారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**–జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ చైతన్య**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి నూతన కార్యవర్గం ఏర్పాటయింది. దీనికి ఎన్నికల అధికారిగా జి వీరబాబు వ్యవహరించి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం ప్రకటించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా అమరనేని రామారావు, కార్యదర్శిగా కంచర్ల సాయి భార్గవ చైతన్య, అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్ రామనర్సయ్య, కోశాధికారిగా జె సోమయ్య, ఉపాధ్యక్షులుగా గడ్డం ఉష, ఊటుకూరు నాగేశ్వరరావు, గొల్లమందల రమేష్, జాయింట్ సెక్రెటరీలుగా నవీన్, మాటేటి ఉష రాణి, కార్యవర్గ సభ్యులుగా టి అరుణ, మధుసూధన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అమరనేని రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో పేద ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. గెజిటెడ్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఐక్య కార్యచరణతో ఉద్యోగస్తులకు రావలసిన అన్ని న్యాయబద్ధమైన విషయాలను కేంద్ర సంఘం ద్వారా ప్రభుత్వానికి విన్నవించి అందరికీ న్యాయం జరిగేలా చూడడంలో తమ వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సంక్షేమమే మా జెండా, ఎజెండా అని కొనియాడారు. కార్యదర్శి సాయి భార్గవ చైతన్య మాట్లాడుతూ గతంలో జీవో 317 ద్వారా చల్లా చెదురు అయిన కుటుంబాలను ఒకే దగ్గరకు తీసుకురావాలనే సంకల్పంతో నూతన ప్రభుత్వం అట్టి జీవోపై అధ్యయనం చేసి నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని సదుద్దేశంతో ముగ్గురు సీనియర్ మంత్రులతో కమిటీని వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న మూడు డీఏల బకాయిలను, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే విడుదల చేపిచ్చేందుకు కేంద్ర సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో ఏర్పడిన సరికొత్త కార్యవర్గం ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి వారి మన్ననలు పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.